సచివాలయాలు.. సమర్థవంతమైన సేవలు

- పారదర్శకంగా, అర్హతే ప్రామాణికంగా అర్హుల ఎంపిక
- లబ్ధిదారుల చెంతకే సంక్షేమ పథకాలు
- ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వ్యవస్థ


పూళ్ల కొత్తపేటలో నిర్మించిన గ్రామ సచివాలయం-2


ఎంఎంపురంలో నిర్మించిన గ్రామ సచివాలయం

భీమడోలు: రాష్ట్రంలోని అన్ని రంగాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామ పరిపాలనలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన పాలనకు వేసిన అడుగులు సత్ఫలితాలిస్తోంది. సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేసేందుకు మార్గం సుగమమైంది. ప్రతి పథకం లబ్ధిని గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు సమర్థవంతంగా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా గడపగడపకూ చేరవేస్తున్నారు. దీనితో సచివాలయాల వ్యవస్థ ప్రజల ఆదరాభిమానాలు పొందింది. గ్రామ పంచాయతీల్లో 5 వేల జనాభాకు ఒక సచివాలయ భవనాలను రూ.40 నుంచి రూ.43లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో సుందరంగా నిర్మించారు. ఒకొక్క సచివాలయంలో 11 మంది ఉద్యోగులకు వేర్వేరుగా గదులను కేటాయించారు. ఉంగుటూరు నియోజకవర్గంలోనే సుమారు 900 మంది శాశ్వత ఉద్యోగులను, 1,500 మందికి పైగా వలంటీర్లను సచివాలయ వ్యవస్థలో ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భారీ సంఖ్యలో యువతకు ఉద్యోగాలు కల్పించింది. సచివాలయంలో గ్రామ కార్యదర్శి, వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ వ్యవసాయ సహాయకుడు, మత్స్యశాఖ సహాయకుడు, సర్వేయర్, డిజిటల్, ఇంజనీరింగ్, లైన్‌మెన్, ఉద్యానవన సహాయకులు, మహిళా కానిస్టేబుల్ ప్రజలకు సేవలందిస్తున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని 81 గ్రామ పంచాయతీలకు ఇప్పటికే 65 సచివాలయాల నిర్మాణాలు పూర్తయ్యాయి.


అంబర్‌పేటలోని గ్రామ సచివాలయం


భీమడోలు- 3 గ్రామ సచివాలయం


భీమడోలు-1 సచివాలయం

జగనన్న ప్రభుత్వం వీటి నిర్మాణానికి నియోజవర్గ వ్యాప్తంగా రూ. 29.31కోట్లు వెచ్చింది. ఈ అభివృద్ధి కంటికి కనిపిస్తున్నా ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై ప్రజలంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని వలంటీర్లు, గ్రామ సచివాలయాల ఉద్యోగులందూ ప్రజలకు 534 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాలకు అర్హులను ఎంపిక చేసి వారికి లబ్ధిని అందిస్తున్నారు. ప్రతి కుటుంబం 59 నెలల కాలంలో లక్షలాది రూపాయల లబ్ధిని పొందారు.


భీమడోలు పంచాయతీ ప్రాంగణం వద్ద ఆకర్షణీయంగా గ్రామ సచివాలయ సముదాయం ముఖ ద్వారం


దుద్దేపూడిలో ఒకే ప్రాంగణంలో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ కేంద్రాలు

పేదల పక్షపాతి వైఎస్ జగన్



సచివాలయం ద్వారా అవ్వాతాతలు, అభాగ్యులు, మహిళలకు ప్రభుత్వ సేవలన్నీ సమర్థవంతంగా చేరువయ్యాయి. జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి. ఆయన పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారు. గతంలో ప్రతి పనికీ ప్రజలు పంచాయతీల వద్దకు పరుగులు తీయాల్సి వచ్చేది. – సయ్యద్ ఆజామ్, నూర్‌భాషా సంక్షేమ సంఘం నాయకులు, అంబర్‌పేట

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన



బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారు. కుల, మతాలు, రాజకీయాలకు తావివ్వకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించి పేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవ్వడానికి జగనన్నకు కృషి చేస్తున్నారు.
– డాక్టర్ పాము మాన్‌సింగ్, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు, భీమడోలు

రాష్ట్రంలోని పాలనా విధానం ఆదర్శనీయం



నిత్యం పేదల కోసం ఆలోచించే మహోన్నత వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. దేశ చరిత్రలోనే మన రాష్ట్రంలో సచివాలయాల ద్వారా అందిస్తున్న సుపరిపాలనను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయి. జిల్లాలోనే ఉంగుటూరు నియోజకవర్గంలో ఎక్కువ సచివాలయాలను నిర్మించి ప్రజలకు అంకితం చేసాం . రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా సాగుతున్నాయి.
– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

క్లుప్తంగా

214 పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు


చేబ్రోలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన షామియానాలు

ఉంగుటూరు: ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశారు. గ్రామ వీఆర్వోలు షామియానా పందిర్లు, మంచినీళ్లు, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేశారు. నిలబడలేని ఓటర్ల కోసం కనీసం ఒక్కో బూత్ వద్ద 50 కుర్చీలు తగ్గకుండా ఏర్పాటు చేయమని ఆర్వో ఆదేశించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని గ్రామాల్లో పోలింగు కేంద్రాల వద్ద ఈ తరహా ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

కలపర్రులో పోలీసు కవాతు


కలపర్రులో పోలీసు కవాతు

పెదపాడు: ప్రజలు సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నూజివీడు డీఎస్పీ జీ లక్ష్మయ్య తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రులో పోలీసు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తావులేకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ పోలీసు కవాతు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెదపాడు ఎస్సై శుభశేఖర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

భీమడోలు: రాష్ట్ర చరిత్రలోనే కాపులకు అత్యధిక అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను కేటాయించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు అన్నారు. భీమడోలులో ఆయన శుక్రవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అసెంబ్లీ స్థానాలు 31, పార్లమెంట్ స్థానాలకు ఐదు కేటాయించారన్నారు. ఈ స్థాయిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ కాపులకు సీట్లు కేటాయించకుంటా అన్యాయం చేసారన్నారు. ఇలాంటి సమయంలో కాపులంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వడం చరిత్రాత్మక అవసరమన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాపులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించారన్నారు. వైఎస్సార్, జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే కాపులు సామాజికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేసారన్నారు. కాపు సోదరులంతా ఆలోచించి జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

పేద కుటుంబాల్లో సంక్షేమ కాంతులు

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు కొనసాగిన పథకాలు పేదలను ఆర్థి కంగా నిలబెట్టాయి. వైఎస్సార్‌సీపీ ప్రభు త్వం అమలు చేసిన పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాయి. దెందులూరు నియోజకవర్గం, ఏలూరు రూరల్ మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో 74,890 మంది లబ్ధిదారులు సంక్షేమ పథకాలు అందుకుంటున్నారు. వీరిలో 51,578 మందికి 25 డీబీటీ పథకాలు (అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, రైతు భరోసా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ తదితర) ద్వారా రూ.159,87,42,591 ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసింది. మరో 23,312 మంది లబ్ధిదారులకు 8 నాన్ డీబీటీ పథకాలు (ఇంటి స్థలం, విద్యాకానుక, జగనన్న తోడు, గోరుముద్ద, రైస్ కార్డు, కంటి వెలుగు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, విద్యార్థులకు ట్యాబ్‌లు) ద్వారా రూ.106,20,56,368 విలువైన సేవలు ప్రజలు అందుకున్నారు.

13న డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు ఎన్నికల రోజునే అందచేయాలని ఏలూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశామని పీఆర్‌టీయూ ఏలూరు జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.పీఆర్‌టీయూ నాయకులు బెజవాడ ధర్మారావు, కె.సూర్యనారాయణ, డి.శ్రీహరి శివప్రసాద్, ఎస్‌డీ ముర్సలీన్ ఉన్నారు.

నడిమింటి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కోటగిరి

ఉంగుటూరు: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కైకరంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నడిమింటి శ్రీనివాసరావును శనివారం పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ బీసీ నాయకుడు నడిమింటి శ్రీనివాసరావు తండ్రి నడిమింటి గోపాలం ఇటీవల మృతి చెందారు. ఎంపీ శ్రీధర్, వైఎస్సార్‌సీపీ బీసీ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు కైకరంలో శ్రీనివాసరావును పరామర్శించారు.

కారుమూరి సునీల్‌కుమార్‌ను కలిసిన దోసపాడు నేతలు


ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను కలిసిన దోసపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు

దెందులూరు: ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను శనివారం ఆయన కార్యాలయంలో దోసపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని దోసపాడులో పూర్తి మెజార్టీ ఇవ్వడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. దోసపాడు వైఎస్సార్‌సీపీ నాయకులను ఎంపీ అభ్యర్థి అభినందించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి

వైఎస్సార్‌సీపీకి పాస్టర్ల మద్దతు


భోగాపురంలో సమావేశమై మద్దతు ప్రకటించిన దైవసేవకులు

పెదవేగి : క్రైస్తవులు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఫౌండర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జీవన్‌కుమార్ పిలుపునిచ్చారు. పెదవేగి మండలం భోగాపురంలో శనివారం రాత్రి పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జీవన్‌కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాలతోపాటు క్రైస్తవులకు చక్కటి ప్రాధాన్యత ఇచ్చి, దేవుని బిడ్డల అభివృద్ధికి, సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలోనూ, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన వైఎస్సార్‌సీపీకి తమ పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లోని దైవసేవకులు ముక్తకంఠంతో ప్రకటించారు. బిషప్ రెబ్బ ఇమ్మానియేల్, బ్రదర్ ప్రభాకర్, డాక్టర్స్ శాంసన్ రోబర్ట్స్, పీపీఎస్ కిరణ్, రెవరెండ్స్ ఎస్ఎల్ పాల్, చిక్కాల జోసెఫ్, జయరాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారం కోసమే చంద్రబాబు అబద్ధపు హామీలు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు
- పార్టీ శ్రేణులతో కలిసి గ్రామాల్లో విస్తృత ప్రచారం

గణపవరం: అధికారం కోసం అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్న చంద్రబాబు ఎన్నికల హామీలను ఏమేరకు నెరవేరుస్తారో ప్రజలంతా ఆలోచించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సంక్షేమ పథకాలను అవినీతి, పక్షపాతం లేకుండా పారదర్శకంగా ప్రజలకు అందించిన వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గణపవరం మండలం జల్లికొమ్మర, గణపవరంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న వలంటీర్లను సామాజిక పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకుని, నేడు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, వైఎస్సార్ ఆసరా పథకాల లబ్ధిని అందకుండా చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అడ్డుకున్నారని అన్నారు. ఇలాంటి వ్యక్తి అధికారంలోకి వస్తే పేదలకు ఏం న్యాయం చేస్తారో ఆలోచించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రం సంక్షేమ రాజ్యంగా అవతరించి ఐదేళ్లలో పేదలకు నూరు శాతం న్యాయం జరిగిందని వాసుబాబు అన్నారు. అధికారం కోసమే చంద్రబాబు జనసేన, బీజేపీ పంచన చేరి జగన్‌పై కుటిల పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల కాలంలో పేదల కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. ఆయా గ్రామాల్లో మహిళలు వాసుబాబుకు హారతులు పట్టారు. పార్టీ నాయకులు గ్రామంలో ప్రధాన వీధులగుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, ఎంపీటీసీ సభ్యులు బుద్దాల వెంకటేశ్వరరావు, సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కురెళ్ల త్రిమూర్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వాసుబాబుకు హారతి ఇస్తున్న మహిళలు


జల్లికొమ్మరలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రదర్శన

బువ్వనపల్లిలో వాసుబాబు ప్రచారం

నిడమర్రు: గతంలో ఏప్రభుత్వంలో లేని విధంగా బువ్వనపల్లిలో అభివృద్ధి జరిగిందని భావిస్తేనే ఫ్యాను గుర్తుకు ఓటు వెయ్యాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఓటర్లను కోరారు. శనివారం బువ్వనపల్లిలో వాసుబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ బువ్వనపల్లి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ.16.1 కోట్లతో శాశ్వత భవనాలు, సీసీ రహదారులు, పక్కా డ్రెయినేజీ, స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించామన్నారు. గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలో ప్రత్యక్ష లబ్ధి కింద వివిధ పథకాలకు సంబంధించిన 9,661 లబ్ధిదారులకు నేరుగా రూ.25.8 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారిఖాతాల్లో జమచేసిన విషయం ప్రజలు గమనించాలని కోరారు. వాసుబాబు ప్రచారం బువ్వనపల్లితో ముగిసింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అంబర్‌పేటలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ ఆజామ్ తదితరులు

ముగిసిన ఎన్నికల ప్రచారం

భీమడోలు: ఎన్నికల ప్రచార ఘట్టం శనివారం సాయంత్రంతో ముగిసింది. వైఎస్సార్‌సీపీకి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఈ నేపథ్యంలో భీమడోలు, గుండుగొలను, పూళ్ల, అంబర్‌పేట, సూరప్పగూడెం, కోడూరుపాడు, కురెళ్లగూడెం, కొల్లేరులో ప్రచారం జోరుగా సాగింది. ఐదేళ్ల పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేసిన జగనన్నను మరోసారి గెలిపించాలంటూ ఆకాంక్షించారు. ఈనెల 13న నిర్వహించనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీకే అన్ని వర్గాల ప్రజల మద్దతు

- రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధం
- ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి
- దెందులూరు మండలంలో రోడ్ షో


దెందులూరు: పోతునూరు హోటల్‌లో బజ్జీలు వేస్తున్న ఎమ్మెల్యే కొఠారు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్


దెందులూరు: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి

దెందులూరు: రాబోయే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమని, పేదలందరి భవిష్యత్తు, భద్రత, అభివృద్ధి, సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతునిలుస్తున్నారని, రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌కు విజయం చేకూర్చాలని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కోరారు.శనివారం దెందులూరు వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, ఎంపీటీసీ సున్నా నరేష్, నాయకులు రమేష్, తలారి రామకృష్ణ, బుద్దా అర్జున, బత్రాజు సత్యనారాయణ, ఐనంపూడి రాము ఆధ్వర్యంలో పోతునూరు, కేదవరం, లక్ష్మీపురం, సత్యనారాయణపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోతునూరు హోటల్‌లో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ దోసెలు వేసి పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన రోడ్డు షోలో ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ చంద్రబాబు అమలు చేయలేని సాధ్యం కాని హామీలను నమ్మవద్దన్నారు. ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలందరూ మద్దతునివ్వాలని కోరారురు. రోడ్డు షోలో తొత్తడివేదకుమారి, టీటీడీ బోర్డు సభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు నెరుసు నాగ సత్యం, బీశెట్టి నూకరాజు, వాసే డొమినిక్, సున్నా ఫణీంద్ర, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు గొల్ల కిరణ్, పిళ్లెం శ్యాం తంబి, లింగాల రవి, కాలి ప్రసాద్, బత్రాజు సత్యనారాయణ, ఐదు గ్రామాల శ్రేణులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోదరీమణుల ప్రచారం

దెందులూరు: పేదలందరి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి అన్నారు. శనివారం దెందులూరు కాపుల వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈవీఎంలపై ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల రాంబాబు, కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలా దేవి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, వార్డు మెంబర్ కృష్ణవేణి, నాయకులు తొత్తడి కృష్ణ, గోరిపర్తి శ్రీనివాసరావు, కార్యకర్తలు ఉన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి


పోలింగు సామగ్రితో నింపి సిద్ధం చేసిన బ్యాగులు


పోలింగు సిబ్బందికి సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు


పోలింగు సామగ్రి బ్యాగుతో తహసీల్దారు

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. పోలింగు సిబ్బందికి సామగ్రి అందజేసేందుకు నారాయణపురం హైస్కూలు గ్రౌండులో ఏర్పాట్లు చేశారు. షామియానా పందిర్లు, కుర్చీలు, టేబుళ్లు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు.ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగు అధికారి ఎస్ కె. ఖాజావలి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం ఉదయాని 6గంటల కల్లా నారాయణపురం హైస్కూలు గ్రౌండులో పోలింగు సిబ్బంది రిపోర్టు చేయాల్సి ఉంది. 1,600 మంది పోలింగు సిబ్బంది, 1,000 మంది పోలీసు బలగాలు నారాయణపురం వస్తాయని ఆర్వో తెలిపారు. అక్కడ నుంచి 11.30 గంటల తరువాత నియోజకవర్గంలోని నలుమూలలకు 7రూట్లు ద్వారా ఈవీఎంలు ప్రత్యేక సామగ్రి సిబ్బందితో చేరేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఇందుకోసం 50 బస్సులను సిద్ధం చేశారు. ఉంగుటూరు ఆర్వో కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తామని ఖాజావలి తెలిపారు. కొంతమంది రిజర్వుడులో పోలీసులు ఉంటారని ఆర్వో వివరించారు.